౨

# ఉత్తర రాజ్యము

## రెహబాము సింహాసనమెక్కినది మొదలు సమరయ పతనంవరకు
## క్రీ.పూ. 975-722 (1 రాజులు 12-22; 2 రాజులు 1-17)

### I. పరిచయము.

ఈ చోటునుండి విస్తరించుతున్న హెబ్రీ చరిత్ర ప్రవాహము రెండు చీలికలౌతుంది. వివరాలతో కూడిన కథ ఎక్కువ సమగ్రమౌతుంది. ఇప్పటివరకు మన అధ్యాయాలు చరిత్ర కాలానుసారమైనవి. అదే ప్లాను "ద్వంద్వ రాజ్యానికి" మరియు "యూదా ఒక్క దానికే" అన్న అధ్యాయపు శీర్షికగా ఈ అధ్యాయానికీ తదుపరిదానికీ యివ్వబడుతుంది; అయితే చరిత్ర ఏకత్వానికిని, సరళతకును విభజింపబడిన ఈ దేశాలను ప్రత్యేకమైనవిగా గుర్తించడమే సబబనిపిస్తుంది.

**1. భేదపు చీలికకు మూలము.** – ఎ. దాని వేర్లు. – "రాజ్యం విడగొట్ట బడడమనేది ఒకనాటి పనికాదు అయితే అది శతాబ్దాల వృద్ధియైయుంది." యెహోషువనుండి దావీదు వరకు యోసేపు యొక్క రెండు గోత్రాలు (ఎఫ్రాయిము, మనష్షే), బెన్యామీను – యూదాకంటే ఎక్కువ ఆధిక్యతను అనుభవించాయి. ఎఫ్రాయిముకు – యెహోషువ, దెబోరా, మరియు సమూయేలు; మనష్షేకు – గిద్యోను మరియు అబీమెలెకు; బెన్యామీనుకు – సౌలు, యోనాతానులు చెందుతారు.

ప్రత్యేకించి, ఎఫ్రాయిము గోత్రము మాత్రం తాము హెచ్చు స్థాయిని, స్వాతంత్ర్యాన్ని కలిగియున్నట్టు గర్వ స్వభావాన్ని ప్రదర్శించేవారు. (యెహోషువ 17:14–18; న్యాయాధి. 8:1–3; 12:1–6లను చూడు) మరియు దాని నాయకులు యూదా ఏలుబడినుండి తొలిగిపోవడానికి తగిన సమయం కొరకు వేచియున్నట్లు సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

బి. పదవికి రావడం, రెహబాము పాలన. – "సొలొమోనుకు వెయ్యిమంది భార్యలు, ఒకే ఒక కుమారుడు, అతడు బుద్ధి శూన్యుడు." తన తండ్రి కాలములో ఉన్న పన్నుల భారాన్ని తగ్గించవలసిందిగా జనులు రెహబాముకు విన్నవించుకుంటారు. వృద్ధులైన తన సలహాదారుల మాటలు గాక, తనవంటి యవ్వనుల సలహాను అనుసరించి, రెహబాము తన తండ్రి నడుముకంటెను తన చిటికిన వ్రేలు పెద్దదని ఉత్తరమిచ్చాడు.

సి. యెరోబాము, తిరుగుబాటు. – యెరోబాము అనే సమర్థుడైన అధికారి సొలొమోనుకు ఉండేవాడు. అతడు ఎఫ్రాయిమీయుడై ఉండడం గమనార్హం. సొలొమోను విగ్రహారాధననుబట్టి, అది దైవికమైన పాలన అనే చట్టాన్ని అతిక్రమించిన దాన్నిబట్టి, ఆ

రాజ్యం విభాగింపబడుతుందనిన్నీ, పది గోత్రాలలో యెరోబాము అధికుడవుతాడని ప్రవక్తయైన అహియా ముందుగా తెలియజేస్తాడు. సొలొమోను యొక్క అనుమానంలో యెరోబాము పడి, ఐగుప్తుకు పారిపోయి, సొలొమోను మరణించిన తోడనే తిరిగి వస్తాడు. పన్నుల భారం తగ్గించడానికి రెహబాము నిరాకరించినది పురస్కరించుకొని, యెరోబాము పది గోత్రముల తిరుగుబాటుకు నాయకత్వం వహిస్తాడు, తత్ ఫలితంగా పోటీ రాజ్యాలు ఏర్పడ్డాయి.

(1) దక్షణ రాజ్యం – యూదా, బెన్యామీను అనే రెండు గోత్రాలు చేరి యూదా అనబడింది.

(2) ఉత్తర రాజ్యము – పది గోత్రాలు ఏకమై ఇశ్రాయేలు అని పిలువబడింది.

**2. రెండు రాజ్యాలు పోల్చబడ్డాయి.** – **ఎ. భూ భాగము, జనాభా.** – ప్రాముఖ్యమైన భావంలో, ఉత్తర రాజ్యము దక్షణ రాజ్యము ఎక్కువగా జాతీయమైనవి; పన్నెండులో పది గోత్రాలను అది కౌగలించుకొన్నది, అందునుబట్టి ఇశ్రాయేలు అనే పేరును ఉంచుకుంది. దాని భూ భాగం చాల విశాలమయింది మాత్రమే కాదు, ఎక్కువ ధనికమయ్యింది కూడా. దానికి ప్రకృతి సిద్ధమైన మూల పదార్థాలున్నాయి, చారిత్రక అనుబంధాలున్నాయి. యూదా యెరూషలేమును, హెబ్రోనును పట్టుకొనియుండగా, జ్ఞాపకాల ఆస్తితో కూడిన షెకెమును; ప్రత్యక్ష గుడారానికి తొలి గృహమైయున్న షిలోహును; సమూయేలు ప్రవక్తల పాఠశాలను స్థాపించిన గిల్గాలు, మరియు బేతేలు, రామా; ఆరాధనకు దీర్ఘ స్థాయువుగా ఉన్న దాను (న్యాయాధి. 18:14–31) అనేవి ఇశ్రాయేలుకు సొంతమయ్యాయి. దావీదు సామ్రాజ్యంలో సామంతులు గాని, స్నేహితులుగాని ఎవరైనా నిలుపబడియున్నట్టయితే, ఎక్కువ భాగం అలాటివారు ఇశ్రాయేలుకు చెందినవారైయుంటారు. సమయం గడిచిన కొలది, లేవీయులను, ఎక్కువగా ఆత్మసంబంధులైయుండగోరిన వారు యెరూషలేముకు వలస పోవడంవలన ఇశ్రాయేలు పడిపోయెను (2 దినవృ. 15:9, 10).

**బి. వారి మతము.** – ఇశ్రాయేలు రాజులు ప్రారంభంనుండి తుదివరకు విగ్రహారాధకులై యున్నారు, జనులు అంతకుమించిన వారయ్యారు. అయినా గుర్తించవలసిన విషయమేమంటే – ఆరంభంలోని గొప్ప ప్రవక్తలు ఇశ్రాయేలుకు చెందినవారైనా అయ్యుంటారు, లేదా పనిమీద వారు ఇశ్రాయేలుకు పంపబడియుంటారు. అహియా, షమయా, ఏలీయా, ఎలీషా, మీకా, యోనా, హోషియా, ఆమోసు, జెకర్యా, యెహూ అనే వారందరు జన్మవలనగాని, పనివలనగాని ఉత్తరపు ప్రవక్తలే. యూదా తరచుగా విగ్రహారాధనలో పడుతున్నా, ఎక్కువగా యెహోవాకు నమ్మకస్థురాలైయుంది.

**సి. స్థిరత్వపు ప్రథమ సూత్రాలు.** – ఈ దిగువ యివ్వబడిన వాస్తవాలలో యూదా యొక్క అధికమైన స్థిరత్వము కన్పిస్తుంది: (1) యూదాకు **యెరూషలేమనే** దావీదు, సొలొమోనులయు, దేవాలయములయు పట్టణం రాజధాని నగరంగా ఉంది. ఇశ్రాయేలుకైతే షెకెము, తిర్సా, (సమరయ) షోమ్రోను అనే పట్టణాలు రాజధాని నగరులుగా ఒకదానివెంట ఒకటి మార్చబడ్డాయి. (2) ఇశ్రాయేలు కేవలం రెండువందల ఏభై సంవత్సరాలవరకే కొనసాగినా, తొమ్మిది రాజ వంశాలకు చెందిన పందొమ్మిది మంది రాజులు ఆ సింహాసనం మీద కూర్చున్నారు. ప్రతి రాజ వంశము కూడా రక్త పాతముతో కూడిన తిరుగుబాటుతో,

రక్తపాతముతో ముద్రించుకుంది. యూదా 20 మంది ఏలికలతో నాలుగు వందల సంవత్సరాలు నిలిచింది. అందులో బలత్కారంగా సింహాసనాన్ని తీసికొన్న అతల్యా తప్ప తక్కిన ఏలికలందరు దావీదు లైనుకు చెందినవారే.

## II. నాలుగు కాలములు

మత పరంగా ఉత్తర రాజ్య చరిత్రను నాలుగు సమానమైన కాలాలుగా విభజింపవచ్చు:

**1. విగ్రహారాధన వేర్లు పాతుకొనడం; ఏభై సంవత్సరాలు, మూడు రాజ వంశాలు, అయిదు పరిపాలనలు.** – ముఖ్య కథానాయకుడు రాజ్య స్థాపకుడైన యరొబాము. తనకు పోటీపడే రాజధానిలోనున్న ఆరాధనా కేంద్రానికి భయపడి, తన ఏలుబడిలోనున్న దక్షణపు చివరి భాగంలో ఉన్న బేతేలును, ఉత్తర చివర భాగంలో ఉన్న దానును అతడు ఏర్పాటు చేశాడు. ఆ రెండును అప్పటికే పవిత్రమైన స్థలాలుగా పేరుగాంచాయి. అక్కడ దూడను పూజించడమనే విగ్రహారాధనను అతడు నిలిపాడు. అది ఐగుప్తీయుల విగ్రహారాధనా రూపంగా దాన్ని జ్ఞాపకముంచుకోవాలి; సీనాయి పర్వతంవద్ద ఇశ్రాయేలు ఆ విగ్రహారాధన లోనే పడింది, మరియు యిటీవల యరొబాము ఐగుప్తులో పరవాసిగా ఉండి వచ్చాడు. అది యెహోవాను విసర్జించడానికి ఉద్దేశింపబడింది కాకపోవచ్చు, కాని అదృశ్యుడగు దేవునికి దృశ్యమైన ప్రతిమగా ఉపయోగింపబడియుండవచ్చు. అది అలాగే అయ్యున్నా, అది మొదటిది కాకుండ రెండవ ఆజ్ఞను అతిక్రమించినట్లౌతుంది. సొలొమోను విగ్రహారాధనే మనకు హేయంగా కన్పించింది, పవిత్రమైన చరిత్ర రచయిత యరొబాము విగ్రహారాధనను గూర్చి భయకంపితుడు కాక మానలేదు. "మరియు తానే పాపము చేసి ఇశ్రాయేలు వారు పాపము చేయుటకై కారకుడైన యరొబాము" (1 రాజులు 14:16) అనే మాటల రూపంలోనే అతడు ఉరి తీయబడ్డాడు,[1] మార్గాలు విడిపోయే స్థలంలో యరొబాము నిలిచియున్నాడు. దైవికమైన నియమాన్నిబట్టి రాజ వంశానికి, రాజ్యానికి స్థాపకుడైయుండాలి. ఆ రాజ్యానికి, రాజ వంశానికి కూడా మహిమాయుక్తమైన గతి ఉండేదే; అది అబ్రాహామేగాని, యరొబామేగాని దాని స్థాపకునిమీదనే దాని గతి ఎక్కువగా ఆధారపడియుంటుంది; అయితే యరొబాము సగం లౌకికం, సగం మత సంబంధం అనే తన పాలసీవలన శాశ్వతంగా ఇశ్రాయేలు పురోభివృద్ధిని ప్రేలుడుమందుతో పగలగొట్టాడు. అతడు క్రొత్త యాజకత్వాన్ని, మత సంబంధమైన పండుగ విధానాలను ఏర్పరచాడు. ఆ సమయంలో తన సూత్రాలు రాజకీయంగా జ్ఞానమనిపించింది, అయితే కడకు వినాశనంగా రుజువు చేయబడింది. ఇశ్రాయేలు యొక్క రాజకీయ క్షేమము దాని మత పవిత్రతపై ఆనుకొనియుంది. ఆ కాలానికి సంబంధించిన మిగిలిన రాజులు ఎవరంటే: నాదాబు, బయెషా, ఏలా, జిమ్రీ – అనేవారు. చివరివాడు, బయెషావలె, బలత్కారంగా అధికారాన్ని చేపట్టినవాడైయుండి, ఏడు దినాలు సిగ్గుమాలిన ఏలుబడిని సాగించి నశించిపోతాడు. ఈ కాలమంతటిలో ఇశ్రాయేలు యూదా ఎడతెగని శత్రుత్వంలో చిక్కుకొని, అప్పుడప్పుడు బహిరంగమైన యుద్ధానికి దిగేవారు.

**2. విగ్రహారాధన విజయవంతమయ్యింది; ఏభై ఏండ్లు, ఒక రాజ వంశం, నాలుగు**

**పరిపాలనలు.** – ఎ. ఒమ్రీ, క్రొత్త రాజధాని నగరు. – ఈ రాజ వంశానికి కర్త సైన్యాధికారియైన ఒమ్రీ అనేవాడు. అధికారాన్ని చేజిక్కించుకున్న జిమ్రీని త్వరగా కొట్టివేసి, తిబ్నీ అనే పేరుగల సాహసిపై అంతరంగ యుద్ధాన్ని సాగించి, ఒమ్రీ భద్రముగానున్న సింహాసనముపై కూర్చున్నాడు. జిమ్రీ తన సొంత తలమీదనే తిర్సా రాజ భవనాన్ని కాల్చివేసికొన్నాడు. ఒమ్రీ తిర్సాను వదలివేసి, స్థలాన్ని కొని షోమ్రోను నగరాన్ని కట్టాడు. రాజ్యం పతనమయ్యే వరకు అది రాజధాని నగరంగా నిలిచింది. దానిపేరు తరువాత (ఒక) జిల్లాకు యివ్వ బడింది అటుపిమ్మట జనులకు పెట్టబడింది.

**బి. అహాబు, యెజెబెలు; బయలు ఆరాధన.** – సీదోనుకు యాజక రాజైన ఎత్బయలు కుమార్తెయైన యెజెబెలును ఒమ్రీ కుమారుడైన అహాబు పెండ్లిచేసికొంటాడు. రెండు రాజ్యాల హెబ్రీ ఏలికలలోను అన్య దేవతారాధన, మతము అనేవి వారి రక్తంలో కొన్ని తరాలుగా విషంలా ప్రవహిస్తోంది. ఆమె గర్వంగల చిత్తము, మత పిచ్చివంటి ఆసక్తి, స్త్రీలో ద్వేషింపదగిన దానంతటికి దాదాపు మూడువేల సంవత్సరాలు ప్రతినిధిగా నిలిచిపోయింది. ఆమె కామలోలతగల లేక శాసనమునకు లోబడని బయలు ఆరాధనను ప్రవేశపెట్టి, యెహోవా దేవుని ఆరాధించే వారిపట్ల కఠినమైన హింసలను ఆరంభించింది, కొద్దిమందిపట్ల, దాదాపు అది వేర్లతో పెరికివేయబడినట్టయింది.

**సి. ఏలీయా కాలము.** – ఆ కాలంలో ఉన్న ఒక విశేషమైన వ్యక్తి ప్రవక్తయైన ఏలీయా. అతడు అహాబును అతని పాపాలను ఎదిరించాడు; దేశీయమైన మత భ్రష్టత్వాన్నిబట్టి మూడు సంవత్సరాల కరవును గూర్చి అతడు ప్రవచించాడు; కిద్రోను వాగువద్ద అతడు కాకుల చేత పోషింపబడ్డాడు, తరువాత యెజెబెలు సొంత దేశంలో సారెపతులోని విధవరాలుచే పోషింపబడ్డాడు; చివరిగా అహాబును మరోసారి ఎదుర్కొన్నాడు. కర్మెలు పర్వతంవద్ద జాతీయ కూటమిని సమకూర్చాడు, మరియు బయలు, అష్తారేతుకు చెందిన వందలమంది యాజక ప్రవక్తలను పరీక్షకు పిలిచాడు: అగ్నితో సమాధానమిచ్చే దేవుడు దేశీయ (జాతీయ) దేవుడైయుండాలని అతడు సవ్వాలు చేశాడు. భయభీతిగల ప్రజలు, ఏలీయా అర్పణలు దహించిన దైవ ప్రత్యుత్తరమును బట్టి వారి విగ్రహారాధనలను తాత్కాలికంగా జయించారు. ఏలీయా ప్రార్థనకు మరికొంత ప్రతి క్రియగా, విస్తృత వానవల్ల దీర్ఘమైన కరవు భంగమైంది, మరియు ఏలీయా విజయవంతంగా అహాబు వ్రతంకంటే ముందుగా ఇశ్రాయేలుకు పరుగెత్తి పోయాడు. సిగ్గుమాలిన యెజెబెలు ఏలీయాకు హెచ్చరిక సందేశాన్ని పంపింది. ఏలీయా హోరేబుకు పారిపోయాడు. అక్కడ నిరాశచెందిన ప్రవక్తను దేవుడు కలుసుకొన్నాడు. ఎన్నడూ బయలునకు తలవంచని ఏడు వేలమంది, "ఇశ్రాయేలీయులనందింకొక ఇశ్రాయేలీయులు" మిగిలియున్నారని చెప్పి అతని కార్యమును ముగించుకొని రమ్మని తిరిగి పంపుతాడు. ఏలీయా తిరిగి వచ్చి, తన స్థానములో ఎలీషాను ప్రవక్తగా నియమిస్తాడు. అహాబు యింటివారి నాశనాన్ని పలికి అగ్ని వ్రతంచేత ఆకాశమునకు కొనిపోబడ్డాడు. ఒమ్రీ అహాబు వంశాలు రక్తపు జాడ లేకుండ క్రూరమైన యెహూ వంశంచేత నాశనం చేయబడినది. హెబ్రీయుల మనస్సులో మోషే తరువాత మరొక ప్రవక్త ఎవరూ ఇంతటి ప్రభావాన్ని కలిగించలేదు. అతని పేరిట ఒక గాథ, ఒక నానుడి కలిగింది. పాత నిబంధనలోని చివరి ప్రవక్త, క్రొత్త నిబంధనలోని

ప్రజలను అతని రాకను గూర్చి ఆ తరువాత ఎదురు చూచారు కాని అతడు మనకు తెలిపేటట్టు దేనిని వ్రాయలేదు చెప్పలేదు. బాప్తిస్మమిచ్చు యోహానులా అతడు మాటకంటే చేతలనెక్కువగా చేసి హెబ్రీ ప్రవక్తలలో చిరస్థానం సంపాదించుకొన్నాడు.

**డి. రాజకీయ బాంధవ్యాలు.** – అహాబు యింటిలో మిగిలియున్న రాజులు అహజ్యా, యెహోరాము అనేవారు. యూదావైపు విరోధ భావాలు అహాబు ఏలుబడిలో తరువాత భాగంవరకు కొనసాగాయి. సిరియాకు విరోధంగా ఈ రెండు రాజ్యాలు ఏకమయ్యాయి, రెండు రాజ కుటుంబాల మధ్య వివాహముతో అది దగ్గరయింది. సిరియాతో తరచుగా యుద్ధాలు జరుగుతున్నాయి, దావీదు కాలంనుండి కొనసాగుతున్న ఆశ్రిత స్థితిని మోయాబు త్రోసివేసింది. "మోయాబీ రాతి"చే[2] ఆసక్తికరమైన కాంతి ఈ కాలంపై పడుతుంది. దూరమున ఉన్న అష్షూరు ఒకప్పుడు శక్తివంతమైనదైయుంది, నూటా ఏభై సంవత్సరాలు మధ్యధరా ప్రాంతంలో ఎరుకబడని స్థితిలో నిలిచి, త్వరలోనే పశ్చిమ దిశనున్న చిన్న రాజ్యాలను కబళించడానికి బయటకు వస్తుంది. ఈ సమయంనుండి అష్షూరీయుల శిలా శాసనాలు మన కథమీద తరచుగా వెలుగును విరజిమ్ముతూ ఉంటాయి.

**3. విగ్రహారాధన అడ్డగింపబడింది; వంద సంవత్సరాలు, ఒక రాజ వంశము, అయిదు పరిపాలనలు.** – ఇది చిన్న రాజ్యమునకుగల గొప్ప ఐశ్వర్యము; అయితే యిది మిణుకు మిణుకు అనే చివరి కాంతి, ఇశ్రాయేలీయులకు యిది "హిందూ దేశపు వేసవి కాలము." సంస్కరణల పనిలో ఏలీయా కంటె ఎలీషా శ్రేష్ఠమైన విజయాన్ని సాధించాడు. యెహూ ఈ వంశ కర్తయై ఉండి, సుడిగాలివంటి తిరుగుబాటుతో అహాబు యింటిని అంతరింపజేశాడు, బయలు ఆరాధనతో సహా; అయితే అతడు యరొబాము ప్రవేశపెట్టిన దూడ పూజలను తిరిగి ప్రారంభించాడు. యెహోయాహాజు, యెహోయాషు, యరొబాము II, జెకర్యాలు అతనికి వారసులయ్యారు. రెండవ యరొబాము నలభై ఒక్క సంవత్సరం ఏలాడు, మరియు రాజ్యాన్ని దాని అత్యున్నతమైన స్థితికి అతడు కొనిపోయాడు. నీనెవెకు వర్తమానం కొనిపోయిన యోనాచే అతడు సహాయం చేయబడ్డాడు. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో అది ప్రాధాన్యతను పొందనారంభించింది. ప్రవక్తయైన హోషేయకూడా ఇశ్రాయేలు యొక్క విగ్రహ పూజలకు వ్యతిరేకంగా తన స్వరమునెత్తాడు.

**4. వినాశనంలో విగ్రహారాధన అంతమౌతుంది; ఏభై సంవత్సరాలు, నాలుగు రాజ వంశాలు, అయిదు పాలనలు.** – రాజులలో, అష్షూరు చేతిలో కీలుబొమ్మలుగా ఉన్న వారెవరంటే: షల్లూము, మెనహేము, పెకహ్యా, పెకహు, హోషేయ అనేవారు. మెనహేము ఏలుబడి కాలములో అష్షూరీయులు తమ దేశంలోనికి జనులను కొనిపోనారంభించారు. పెకహు కొంత శక్తిగల ఏలిక, సిరియాతో, అష్షూరు, యూదాలకు విరోధముగా స్నేహ సంబంధం కలిగియున్నాడు. టిగ్లతో పిలీసర్ II, అనే అష్షూరు రాజు, సిరియా రాజ్యాన్ని అంతరింపజేసి, ఇశ్రాయేలుపై గొప్ప కప్పాన్ని విధించాడు. అష్షూరుపై విరోధంగా హోషేయ తిరుగుబాటు చేసినప్పుడు, దాని అంతం వచ్చింది. షల్మనేసెరు IV భూ భాగంమీదికి దండెత్తివచ్చి, సమరయను పట్టుకున్నాడు. పట్టణం మూడు సంవత్సరాలు నిలిచింది. అష్షూరు సింహాసనముపై సారగన్ కూర్చుండి షోమ్రోను (సమరయ) పట్టణాన్ని పట్టుకొని మరెన్నడు రాకుండేలా పది గోత్రాలవారిని చెరగొని పోతాడు. దేవుడైన యెహోవాకును,

వారి జాతీయ పనికిని నమ్మకంగా ఉండనివారు, తమ జాతీయ గుర్తింపును శాశ్వతంగా పోగొట్టుకొంటారు. అష్షూరీయులు వీరిని తమ దేశానికి తరలించుకున్నారు. ఆ పది గోత్రాలలో మిగిలిన వారితో అష్షూరీయులు కలిసిపోయారు. మిశ్రిత జనము, సామాన్య జాతికి చెందిన మతముతో శతాబ్దాలు తరబడి కొనసాగి, క్రీస్తు కాలంలో సమరయులుగా రూపొందారు.

---

సూచనలు

[1]అంటే యరొబాము బహిరంగంగా నిరంతరం అవమాన పరచబడ్డాడు. [2]See Alfred Edersheim, “History of Israel and Judah,” Vol. VI., pp. 112-117.